క్లుప్తంగా

రాజగోపురం నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న ప్రశాంత్‌రావు-వాణి దంపతులు

పెగడపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయ రాజగోపురం నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన మాదారపు ప్రశాంత్‌రావు-వాణి దంపతులు విరాళంగా రూ.10,016 గురువారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. చైర్మన్ వొరుగల శ్రీనివాస్, అర్చకుడు శ్రీనివాస్‌శర్మ, శివ స్వాములు పాల్గొన్నారు.

పశువైద్య ఉప కేంద్రం తనిఖీ



తనిఖీ చేస్తున్న పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్

జగిత్యాల: పొలాస గ్రామంలోని పశువైద్య ఉప కేంద్రాన్ని జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టికతోపాటు వివిధ రికార్డులను పరిశీలించారు. ఏవైనా ఇబ్బందులున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, ఆఫీస్ సబార్డినేట్ అనిత్, వెంకటరమణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న కాలనీవాసులు

రాయికల్: బల్దియాలోని ఒకటో వార్డులో మురుగు కాలువలు, వీధి దీపాల్లేక ఇబ్బందులు పడుతున్నామని గురువారం కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కమిషనర్ మాట్లాడుతూ.. సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నాయకులు మొగిలి, దయాకర్, రాజశేఖర్, హరీశ్, రమేశ్‌రెడ్డి, రమ పాల్గొన్నారు.

ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు



సత్తమ్మ

జగిత్యాలటౌన్: ప్రైవేట్ రంగంలోని హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్‌లో బిజినెస్ డెవలప్‌మెంట్ మేనేజర్ల ఉద్యోగాల కోసం శనివారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి బింగి సత్తమ్మ గురువారం తెలిపారు. అభ్యర్థులు డిగ్రీ ఉత్తీర్ణులై 28 నుంచి 35 మధ్య వయస్సు కలిగి ఉండి మార్కెటింగ్‌లో కనీసం ఒక ఏడాది అనుభవం ఉండాలన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల్లోపు సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని నంబర్ 218లో గల ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని సూచించారు.

అదుపు తప్పిన ట్రాక్టర్.. తప్పిన ప్రమాదం



కోరుట్ల: పట్టణంలోని గోదాం రోడ్డు పోలీస్ స్టేషన్ క్రాసింగ్ వద్ద గురువారం రాత్రి ట్రాక్టర్ అదుపు తప్పింది. రోడ్డు కిందికి దూసుకెళ్లింది. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

జెండా గద్దె కూల్చడం అన్యాయం

పెగడపల్లి: బతికపల్లి గ్రామంలో బీఎస్పీ జెండా గద్దె కూల్చడం అన్యాయమని బీఎస్పీ ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షుడు నక్క గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

శతాధిక వృద్ధురాలి మృతి



గంగవ్వ(ఫైల్)

కోరుట్ల రూరల్: కల్లూర్ గ్రామానికి చెందిన పెద్దవ గంగవ్వ(109) గురువారం అనారోగ్యంతో మృతిచెందింది. ఆమెకు ముగ్గురు కుమారులు, ఐదుగురు కుమార్తెలున్నారు. గంగవ్వ 40 ఏళ్ల గ్రామంలో చాయ్ హోటల్ నడిపింది. అందరికీ సుపరిచితురాలు. గ్రామంలో మంత్రసానిగా కూడా సేవలందించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా తన ఓటు హక్కు వినియోగించుకుంది.

వాగు కబ్జా..



జగిత్యాలరూరల్: ధరూర్ శివారులోని వాగును ఓ వ్యక్తి ఆక్రమించుకొని నిర్మాణ పనులు చేపడుతున్నాడు. పంచాయతీ వారు పనులను నిలిపివేయాలని నోటీసులిచ్చినా అవేమీ పట్టించుకోకుండా యథేచ్ఛగా పనులు కొనసాగిస్తున్నాడు. పనులు పూర్తయితే వాగు ప్రవాహం వెళ్లడం రానున్న రోజుల్లో కష్టతరం కానుంది. ఇప్పటికే చిన్ననీటి పారుదల శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు నిర్మాణం చేపట్టొద్దని ఆదేశించినా.. ఓ రాజకీయ నాయకుడి ప్రోద్బలంతో పనులు సాగిస్తున్నారు.

పనులు నిలిపివేత



జగిత్యాలటౌన్: పట్టణంలోని ఇస్లాంపుర చౌరస్తా వద్ద ఓ ఇంటిపై సెల్ టవర్ నిర్మాణ పనులను గురువారం స్థానికులు అడ్డుకొని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా మళ్లీ నిర్మాణ పనులు జరుగుతుండటంతో గమనించి బల్దియా అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు పనులు నిలిపివేయించారు.

బ్రహ్మోత్సవాలు



మెట్‌పల్లిరూరల్: వెల్లులలో ప్రహ్లాద లక్ష్మీనరసింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం ఆలయంలో స్వస్తి పుణ్యాహవచనం, ధ్వజారోహనం, సర్వతో భద్ర మండల పూజ, నవగ్రహ ఆరాధన, స్థాపిత దేవతల పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికలో నిబంధనలు పాటించాలి



పెగడపల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి



వెల్లులలో సర్వే పరిశీలిస్తున్న అధికారులు

పెగడపల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల్లో లబ్ధిదారుల ఎంపికలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులకు లబ్ధిదారుల ఎంపికలో పాటించాల్సిన విధివిధానాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ రవీందర్, ఎంపీవో మహేందర్, ఏవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

లింగాపూర్‌లో ఒకటో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో సందర్శించారు. కేంద్రం నిర్వహణ, రికార్డులు, సరుకులను పరిశీలించారు. కార్యదర్శి లావణ్య ఉన్నారు.

పకడ్బందీగా పరిశీలించాలి

మల్లాపూర్: ప్రభుత్వం ఈనెల 26 నుంచి 4 కొత్త పథకాలు అమలు చేయనున్న నేపథ్యంలో అర్హుల జాబితాను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పరిశీలన చేయాలని మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో పర్యటించి సంబంధిత అధికారులు చేస్తున్న రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల సర్వే సూపర్ చెక్‌ల ఫీల్డ్ వెరిఫికేషన్‌ను స్వయంగా పరిశీలన చేశారు. తహసీల్దార్ వీర్‌సింగ్, ఎంపీడీవో శశికుమార్‌రెడ్డి, ఏవో లావణ్య, ఆర్‌ఐ సురేశ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సారంగాపూర్: కుల గణన సర్వేలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న 569 మంది కుటుంబాల పూర్తి వివరాలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో కార్యదర్శులు, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు పరిశీలన చేస్తున్నట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై 569 మంది కుల గణనలో దరఖాస్తు చేసుకోగా.. గ్రామాలవారీగా నిర్వహిస్తున్న సర్వేను గురువారం పరిశీలించి కార్యదర్శులకు సూచనలు చేశారు.

మెట్‌పల్లిరూరల్: వెల్లుల, బండలింగాపూర్ గ్రామాల్లో రేషన్ కార్డుల సర్వేను డీఆర్డీవో రఘువరన్ గురువారం పరిశీలించారు. సిబ్బందిని పలు వివరాలడిగి తెలుసుకున్నారు. నర్సరీలను పరిశీలించారు. ఎంపీడీవో మహేశ్వర్‌రెడ్డి, కార్యదర్శులు నారాయణ, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

ఇబ్రహీంపట్నం: వర్షకొండ గ్రామంలో సాగుకు యోగ్యం కాని భూముల గుర్తింపు సర్వేను గురువారం డీఆర్డీవో రఘువరన్ పరిశీలించారు. సాగుకు యోగ్యత లేని భూములను లేఅవుట్‌లుగా, మైనింగ్‌కు ఉపయోగిస్తున్నారా, పరిశ్రమలు నెలకొల్పారా అనే విషయాలను అధికారులు సేకరించారు. డీఆర్డీవో మండలాధికారులతో చర్చించారు. మండల ఏవో రాజుకుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్‌ఐ రేవంత్‌రెడ్డి, ఏఈవో వినోద్, ప్రశాంత్ పాల్గొన్నారు.

హలో మాదిగ.. చలో జగిత్యాలను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న గంగారాం

రాయికల్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ సారథ్యంలో ఈనెల 24న జగిత్యాల జిల్లా కేంద్రంలో హలో మాదిగ.. చలో జగిత్యాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం కోరారు. గురువారం రాయికల్ పట్టణంలో మాట్లాడుతూ.. మంద కృష్ణమాదిగ సారథ్యంలో హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే భారీ ప్రదర్శన విజయవంతమయ్యేందుకు ఈనెల 24న జగిత్యాల జిల్లా కేంద్రంలో సన్నాహక ప్రదర్శన సభ నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు బోనగిరి కిషన్, ప్రధాన కార్యదర్శి సురేందర్, మండల నాయకులు బాపురపు నర్సయ్య, తలారి రాజేశ్, బొల్లె చిన్నయ్య, లింగంపల్లి రాజేశ్, దూలూరి శ్రీనివాస్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

వేధింపులకు గురైన మహిళలకు అండగా సఖీ కేంద్రం



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు, మహిళలు

కథలాపూర్: మహిళలను వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలుంటాయని, వేధింపులకు గురైన మహిళలు, బాలికలకు అండగా సఖీ కేంద్రం ఉంటుందని జిల్లా సఖీ కేంద్రం అధికారిణి శారద అన్నారు. గురువారం దూలూర్ గ్రామంలో సెర్ప్, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలతో సమావేశం నిర్వహించారు. పని ప్రదేశంలో మహిళలు, బాలికలను వేధింపులకు గురి చేస్తే అత్యవసరంగా హెల్ప్‌లైన్ నంబర్లకు 181, 1098, 14567 సమాచారమివ్వాలన్నారు. సీసీ విజయనిర్మల, కార్యదర్శి వైభవ్, వీవో అధ్యక్షురాలు స్వప్న, సామాజిక కార్యకర్తలు కుంభం మహేశ్, వినోద్, ఇప్ప అనిల్ పాల్గొన్నారు.



పెగడపల్లి: మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

పసుపు బోర్డు ఏర్పాటుపై హర్షం

పెగడపల్లి: నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయడంపై బీజేపీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో గురువారం ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు మాట్లాడుతూ.. పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరి ఆర్థికంగా బలపడేందుకు దోహదపడుతుందన్నారు. జిల్లా అధికార ప్రతినిధి సత్యం, మండల అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, అంజన్న, గంగాధర్, నరేందర్, శ్రీనివాస్, తిరుపతి, లక్ష్మణ్, కుమార్, ప్రవీణ్, మల్లేశం, నాగరాజు పాల్గొన్నారు.

రాయికల్: నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కుమ్మరిపల్లి గ్రామంలో ప్రధాని మోదీ, ఎంపీ ధర్మపురి అర్వింద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. నాయకులు ఉడుత రవీందర్, పంచతి నరేశ్, శేఖర్, ఉడుత రవీందర్‌రెడ్డి, పాలడుగు రవీందర్‌రెడ్డి, లక్ష్మణ్, గంగారాం, కొడిమ్యాల శేఖర్, సతీశ్ పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

సారంగాపూర్: సంక్రాంతి పండుగ సందర్భంగా బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామంలో నిర్వహించిన సంక్రాంతి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఘనంగా ముగిశాయి. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఐదు జట్లు పాల్గొనగా.. అశోక్ జట్టు విన్నర్‌గా, హెల్పింగ్ హ్యాండ్స్ జట్టు రన్నర్‌గా నిలిచాయి. కొల్వాయి సింగిల్‌విండో చైర్మన్ పొల్సాని నవీన్‌రావు, నాయకులు నల్ల మహిపాల్‌రెడ్డి, ఎనగందుల అనిల్ బహుమతులు అందజేశారు.

కోరుట్ల రూరల్: యూసుఫ్‌నగర్ గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. గెలుపొందిన జట్టుకు గురువారం బహుమతులు అందించారు. బీజేపీ సీనియర్ నాయకుడు గుగ్గిళ్ల తుక్కారాంగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుగ్గిళ్ల సురేశ్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి పృథ్వీ, వీడీసీ చైర్మన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మల్యాల: క్రీడలతో మానసికోల్లాసం, శారీరక దృఢత్వం పెంపొందడంతోపాటు ప్రతిభ వెలుగులోకి వస్తుందని ఎస్సై నరేశ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకులు వడ్డెపల్లి శ్రీనివాస్, శశాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంఎంపీఎల్-2 ట్రోఫీ విజేతగా మండల కేంద్రానికి చెందిన ఎంకేఆర్ జట్టు విజేతగా నిలవగా.. ట్రోఫీ అందజేశారు. రన్నరప్‌గా ఎస్‌వీఆర్ జట్టు నిలిచింది. పావని, అనురాగ్, అద్వైత్, మర్రి శేఖర్, శ్రావణ్, దారం ఆదిరెడ్డి, వంశీ, బత్తిని శ్రీనివాస్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక



రవళి

వెల్గటూర్: మొక్కట్రావుపేట గ్రామానికి చెందిన యువ రచయిత్రి బావండ్లపల్లి రవళి శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే యువతేజం జాతీయ యువ ప్రతిభా పురస్కారానికి ఎంపికైంది. సాహిత్య రంగంలో రవళి చేస్తున్న సేవలను గుర్తించి ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. జనవరి 21న విజయవాడలోని శ్రీకొత పూర్ణానంద్ విలాస్ కళావేదికలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును అందజేయనున్నారు.

పంటల సాగు సర్వే సమర్థవంతంగా చేపట్టాలి



చల్‌గల్‌లో సర్వే పరిశీలిస్తున్న ఆర్డీవో మధుసూదన్

జగిత్యాలరూరల్: రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కోసం చేపట్టిన పంటల సాగు సర్వే సమర్థవంతంగా చేపట్టాలని ఆర్డీవో మధుసూదన్ అన్నారు. గురువారం చల్‌గల్ గ్రామంలో సర్వే పరిశీలించారు. గ్రామాల్లో రైతు భరోసా కోసం పంటలు సాగు చేసుకునే రైతులను గుర్తించి వారి వివరాలను సర్వేలో పొందుపర్చాలన్నారు. రూరల్ తహసీల్దార్ శ్రీనివాస్, ఏడీఏ తిరుపతినాయక్, ఆర్‌ఐ భూమయ్య, ఏఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందజేసేందుకు గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. గురువారం పొరండ్ల గ్రామంలో ఏఈవో వరుణ్, ఆర్‌ఐ శంషోద్దీన్ ఆధ్వర్యంలో సాగు భూముల వివరాలను సర్వేలో పొందుపర్చారు. కార్యదర్శి కిరీటి, కారోబార్ ఆదిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన



రైతులకు తెగులు వివరాలు తెలుపుతున్న అలీ

మేడిపల్లి: మేడిపల్లి, కొండాపూర్ గ్రామాల్లో వ్యవసాయధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. మొక్కజొన్న పంటలను స్థానిక రైతులతో కలిసి పరిశీలించి అవగాహన కల్పించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు, సూక్ష్మ పురుగు లోపాలను ఎదుర్కొంటున్నాయని, వాటి నివారణకు థైయోమేతోక్సిమ్ లేదా ఇమ్మామెక్టిన్ బంజోయిడ్, వేప నూనెతో కలిపి పిచికారీ చేయాలన్నారు.



సాంస్కృతిక సారథి కళాకారుల ప్రదర్శన

ఆటపాటలతో అవగాహన

జగిత్యాలటౌన్: రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రమాదాల నివారణ, హెల్మెట్ వాడకం ఆవశ్యకతపై గురువారం సాంస్కృతిక సారథి ప్రతినిధులు తమ ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాకారులు పాల్గొని ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, ప్రమాదాల నివారణపై తమ పాటల ద్వారా వివరించారు. జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, డిపో మేనేజర్ సునీత, ఎంవీఐలు అభిలాశ్, రామారావు, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్లు, సాంస్కృతిక సారథి కళాకారులు పరశురాంగౌడ్, మల్లిక్‌తేజ, ఎములాడ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న విప్ ఆది శ్రీనివాస్

కథలాపూర్: గంభీర్‌పూర్ గ్రామానికి చెందిన గుంటుక పర్శరాములు ఇటీవల విజయవాడ కనకదుర్గ ఆలయం వద్ద గుండెపోటుతో మృతిచెందగా.. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు జవ్వాజి చౌదరి, పులి హరిప్రసాద్, గుంటుక మనోహర్ ఉన్నారు.

మల్లాపూర్: మండల కేంద్రంతోపాటు ముత్యంపేట, సాతారం గ్రామాల్లో గురువారం బాధిత కుటుంబాలను ధర్మపురి ఆలయ కమిటీ మాజీ చైర్మన్, పీసీసీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు. మల్లాపూర్‌లో మాట్ల గంగాధర్ తండ్రి, మీనుగు నరేశ్ నాన్నమ్మ ఇటీవల మృతిచెందగా.. వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. ముత్యంపేటలో వాకిటి భూమారెడ్డి తండ్రి, సాతారంలో పాటుకూరి మోహన్‌రెడ్డి తల్లి, చిన్నమ్మ మృతిచెందగా.. బాధిత కుటుంబాలను ఓదార్చారు.



సాతారంలో పరామర్శిస్తున్న కృష్ణారావు

నియామకం

బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడిగా రంజిత్



రంజిత్, రాజేశ్‌కు నియామక పత్రాలు అందిస్తున్న లచ్చయ్య

కథలాపూర్: ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం కథలాపూర్ మండలాధ్యక్షుడిగా పోసానిపేట గ్రామానికి చెందిన ఆకుల రంజిత్‌ను నియమిస్తూ రాష్ట్ర కార్యదర్శి రెండ్ల లచ్చయ్య గురువారం ఉత్తర్వులు అందించారు. కథలాపూర్‌లో ఆ సంఘం ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. మండల ప్రధాన కార్యదర్శిగా తాండ్ర్యాల గ్రామానికి చెందిన కాలు రాజేశ్‌ను ఎన్నుకున్నారు.

ఐఎంఏ అధ్యక్షుడిగా గంగాసాగర్

మెట్‌పల్లి: మెట్‌పల్లి ఐఎంఏ అధ్యక్షుడిగా గంగాసాగర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా అమరేశ్వర్, జనరల్ సెక్రటరీగా రవి, ట్రెజరర్‌గా నిర్మల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా రమేశ్‌రెడ్డి, మహిళ ప్రతినిధిగా రాజ్యలక్ష్మి, కౌన్సిల్ సభ్యులుగా జాకబ్ కిరణ్, త్రిలోక్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా రాజేశ్వర్, సాయికృష్ణ, సాగర్, సదానందంను ఎన్నుకున్నారు.

బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడిగా లక్ష్మణ్



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో లక్ష్మణ్

రాయికల్: బీఆర్‌ఎస్ మూటపల్లి గ్రామ అధ్యక్షుడిగా అలుపట్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా అరుగుల దామోదర్, పూదరి వేణు, కోశాధికారిగా ఆరె బుచ్చన్న, ప్రధాన కార్యదర్శిగా సంద అంజయ్య, సంయుక్త కార్యదర్శిగా బోడ నాగరాజు, సభ్యులుగా నాగరాజు, షకీల్, రంజిత్, కృష్ణ, యూత్ అధ్యక్షుడిగా గుమ్ముల నాగరాజు ఎన్నికయ్యారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మల్యాల: హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వ్యవహార శైలిని నిరసిస్తూ మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శనిగరపు తిరుపతి ఆధ్వర్యంలో గురువారం యూత్ నాయకులు కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దొంగ ఆనందరెడ్డి, సంత ప్రకాశ్‌రెడ్డి, వీరబత్తిని ప్రతాప్, గుర్రం వెంకన్న, రామాంజనేయులు పాల్గొన్నారు.